


PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం ధాగదు - వార్త ఆగదు




| సోమవారం 03 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : 2/- | సంపుటి:02 సంచిక :62 | ప్రచురణ : సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్ |
|---|---|---|---|---|---|



## లష్కర్ బోనాల వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అమ్మవారికి బోనం, పట్టువస్త్రాల సమర్పణ

సందేశం టైమ్స్ ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3: సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల (లష్కర్ బోనాలు) పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఆది పరాశక్తి, జగజ్జనని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దివ్య కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర బోనాల మహోత్సవం ప్రతి భక్తుని జీవితంలో ఆనందం, ఆధ్యాత్మిక చైతన్యం, శుభసంకల్పాలు నింపాలని, భక్తిశ్రద్ధలతో సమర్పించే ప్రతి బోనం అమ్మవారికి ప్రీతికరమై ప్రతి ఇంటిలో ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. అనంతరం అంగరంగ వైభవంగా కొనసాగుతున్న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులతో కలిసి జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దనసరి అనసూయ సీతక్కతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు బోనాల జాతరలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో బోనాల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొని బోనాల పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.



## ఉత్తరాంధ్ర అభివృద్ధికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు.. ఏపీ ప్రగతికి బలమైన పునాది: ప్రధాని నరేంద్ర మోదీ

సందేశం టైమ్స్ ప్రతినిధి, విజయనగరం, ఆగస్టు 3: రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి భారీ స్థాయిలో పెట్టుబడులు తీసుకొస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల కలలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువత ప్రతిభ ప్రపంచానికి కొత్త దిశను చూపించబోతోందని, సాఫ్ట్‌వేర్ నుంచి సెమీకండక్టర్ల వరకు రాష్ట్రం గ్లోబల్ తయారీ కేంద్రంగా ఎదుగుతుందని పేర్కొన్నారు. సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు మౌలిక వసతులు, డేటా సెంటర్ల రంగాల్లో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో యువతకు విస్తృత అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్ర వేదికగా రూ.5,641 కోట్ల వ్యయంతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు రహదారులు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రజలకు అంకితం చేసినట్లు తెలిపారు. ఈ విమానాశ్రయం విశాఖ తీరం, అరకు కాఫీ, ఉత్తరాంధ్ర సంస్కృతి, పర్యాటక విశేషాలను ప్రపంచానికి మరింత చేరువ చేస్తుందని ప్రధాని పేర్కొన్నారు.

## 'నషా ముక్త్ యువ వికసిత్ భారత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ




సందేశం టైమ్స్ ప్రతినిధి, న్యూఢిల్లీ, ఆగస్టు 3: దేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ 'నషా ముక్త్ యువ వికసిత్ భారత్' కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంపు అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 100 వారాల పాటు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ప్రధాని వెల్లడించారు. దేశ భవిష్యత్తు అయిన యువత ఆరోగ్యవంతంగా, మాదకద్రవ్యాల రహిత జీవనం గడపాలని ఆయన పిలుపునిచ్చారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన అధ్యాయం: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




సందేశం టైమ్స్ ప్రతినిధి, విజయనగరం, ఆగస్టు 3: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భోగాపురంలో నిర్మితమవుతున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం రాష్ట్ర అభివృద్ధికి నూతన అధ్యాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంతానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి అవకాశాలకు కొత్త ఊపు తీసుకురానుందని తెలిపారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాని చోటుకి ఎయిర్ బస్సా" అంటూ ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఎగతాళి చేసిన వారికి భోగాపురం విమానాశ్రయ నిర్మాణమే సమాధానమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఉత్తరాంధ్రతో పాటు మొత్తం ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## బెంగళూరులో క్రీడా మౌలిక వసతుల పరిశీలన.. నీతి ఆయోగ్ సభ్యురాలు డాక్టర్ జోరామ్ అనియా పర్యటన






సందేశం టైమ్స్ ప్రతినిధి, బెంగళూరు, ఆగస్టు 3: నీతి ఆయోగ్ సభ్యురాలు డాక్టర్ జోరామ్ అనియా బెంగళూరులోని భారత క్రీడా ప్రాధికార సంస్థ నేతాజీ సుభాష్ సదర్న్ సెంటర్ (ఎన్ఎస్ఎస్‌సీ), సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌ను సందర్శించి అక్కడి అత్యాధునిక క్రీడా మౌలిక వసతులు, క్రీడాకారుల అభివృద్ధి, క్రీడా శాస్త్రం, సంక్షేమ వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా జూనియర్ భారత మహిళల హాకీ జట్టుతో అల్పాహారం సందర్భంగా మాట్లాడిన ఆమె, భారత పురుషుల, మహిళల హాకీ జట్లను కలిసి రానున్న హాకీ ప్రపంచకప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. హాకీ మైదానం, అథ్లెటిక్స్ ట్రాక్, స్పోర్ట్స్ సైన్స్, రికవరీ కేంద్రాలు, షూటింగ్ రేంజ్, స్విమ్మింగ్ పూల్, బాలికల వసతి గృహం, నిర్మాణంలో ఉన్న హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌ను సందర్శించి రుద్రాక్ష మొక్కను నాటారు. అనంతరం కర్ణాటక ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమై విద్య, పర్యాటకం, యువజన, క్రీడల అభివృద్ధి, పాఠశాలల్లో క్రీడా మౌలిక వసతుల విస్తరణ, ప్రాథమిక విద్యా నాణ్యత, క్రీడా ప్రతిభ గుర్తింపు, ఖేలో ఇండియా కార్యక్రమాల అమలు, క్రీడా శాస్త్రం, క్రీడాకారులకు మద్దతు వ్యవస్థల బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో సహకార సమాఖ్య స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తూ కర్ణాటక అభివృద్ధి లక్ష్యాలకు నీతి ఆయోగ్ పూర్తి సహకారం అందిస్తుందని డాక్టర్ జోరామ్ అనియా తెలిపారు.

## విరూపాక్షికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్.. అరెస్టుపై జగన్ తీవ్ర ఆగ్రహం



సందేశం టైమ్స్ ప్రతినిధి, కర్నూలు, ఆగస్టు 3: కర్నూలు జిల్లాలో టీడీపీ కార్యకర్తలపై దాడి కేసులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విరూపాక్షికి ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఇదే కేసులో విరూపాక్షితో ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు విరూపాక్షిని పోలీసులు జైలుకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టుపై తీవ్రంగా స్పందించారు. ప్రశ్నిస్తే అరెస్టులు, నిలదీస్తే దాడులేనా ప్రజాస్వామ్యం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విరూపాక్షి నివాసంపై పోలీసులు అర్ధరాత్రి దాడి చేసి ఇంటి తలుపులు బద్దలుకొట్టి అరెస్టు చేశారని ఆరోపించారు. ఇంటిలోని సీసీటీవీ దృశ్యాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, పోలీసుల చర్యలకు సంబంధించిన ఆధారాలను దాచేందుకే ఫుటేజ్‌ను తీసుకెళ్లారా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రభుత్వం, పోలీసు శాఖ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని జగన్ పేర్కొన్నారు.



## బుగ్గవీటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం సందేశం టైమ్స్ ఇన్‌చార్జ్ సురేష్, ఆగస్టు 3: ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బుగ్గవీటి శ్రీధర్ తండ్రి, ప్రముఖ వైద్యులు డా. బుగ్గవీటి సమత మామయ్య, రిటైర్డ్ ఇంజనీర్ బుగ్గవీటి కోటేశ్వరరావు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు వియ్యంకుడు, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రామనాథం, డా. గౌతమ్‌తో పాటు కుటుంబ సభ్యులు, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్‌రావు, వాకదాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ వేముల నర్సయ్యను పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం సందేశం టైమ్స్ ఇన్‌చార్జి శెట్టి సురేష్, ఆగస్టు 3: చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి ఆస్పత్రికి వెళ్లి నర్సయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్‌రావు, చింతకాని మాజీ మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, కోమట్లగూడెం సర్పంచ్ పరిచ్యుతరావు, నాగిలిగొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, మాజీ ఎంపీటీసీ చాట్ల భగవాన్, రైతు సంఘం నాయకులు గడ్డం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరో యువకుడి పరిస్థితి విషమం

సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా కో ఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి, ఆగస్టు 3: సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రం పరిధిలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై సీతారామపురం స్టేజి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19)గా గుర్తించారు. ఆయన ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భోజ్యా తండాకు చెందిన గుగులోతు గోపి రాములు అలియాస్ కొండను స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ భూక్య నరసింహ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుగులోతు గోపి రాములు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జాబ్ క్యాలెండర్ హామీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది: లింగాల కమలరాజు



ఖమ్మం సందేశం టైమ్స్ ఇన్‌చార్జి శెట్టి సురేష్, ఖమ్మం, ఆగస్టు 3: ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ పేరుతో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి లింగాల కమలరాజు ఆరోపించారు. మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుతో కలిసి లింగాల కమలరాజు పరామర్శించారు. యువకుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే యువత ఆందోళనకు గురవుతోందని ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మధిర నియోజకవర్గంలో పరిస్థితులు దయనీయంగా మారాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, బత్తుల మురళి, రాంప్రసాద్, సామినేని హరిప్రసాద్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్ గౌడ్, బంక మల్లయ్య, బండ్ల వాసు, నానబాల కిరణ్, ఎండీ కాసిం బాబు, భిక్షం, నాగార్జున, పొట్ల రామారావు, రఫీ, రంజిత్, రాజు, రవి, సుకుమార్, ప్రసాద్, వెంకట్రావు, సుబ్బారావు, సంతోష్, పవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయ బోనాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

సందేశం టైమ్స్ బి. డేవిడ్, పటాన్‌చెరు, ఆగస్టు 3: పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీ జీహెచ్ఎంసీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నిర్వహించిన శ్రీ శ్రీ పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయ బోనాల మహోత్సవంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి గణేష్ కాలనీ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీహరి, మాజీ అధ్యక్షుడు సంతోష్, కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు మాద్రి పృథ్వీరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని మాద్రి పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# టేక్మాల్ రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సందేశం టైమ్స్ అందోల్ టౌన్ ప్రతినిధి బి. రమేష్ బాబు, సంగారెడ్డి, ఆగస్టు 3: టేక్మాల్ రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యన్న, మెదక్ జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, మెదక్ జిల్లా మాజీ మైనార్టీ అధ్యక్షుడు మజహర్, టేక్మాల్ సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ శంకరయ్య, మండల సీనియర్ నాయకులు సుబేదార్ మాణికిషన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు మహేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకుడు మాసనగారి నాగరాజు మాదిగ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేష్, టేక్మాల్ టౌన్ అధ్యక్షుడు కిషోర్, సాయి తేజ, ఎలుపేట సర్పంచ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కేశిరెడ్డి, మోహన్ రెడ్డి, సర్వని లక్ష్మణ్, జోగిపేట మార్కెట్ డైరెక్టర్ సంగమేష్, ఆకులపల్లి పాపయ్య, కుసంగి ఉప సర్పంచ్ శుభరావు, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మార్కెట్‌లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పనులకు నిధులు కేటాయించిన మంత్రి దామోదర రాజనర్సింహకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని వారు పేర్కొన్నారు.




## సామాజిక న్యాయ సంకల్ప సభను విజయవంతం చేద్దాం: మాసన్నగారి బాలయ్య

సందేశం టైమ్స్ ప్రతినిధి, సంగారెడ్డి, ఆగస్టు 3: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న సామాజిక న్యాయ సంకల్ప సభను ఘనవిజయం చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ప్రస్తుత సంగారెడ్డి జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, అందోల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాసన్నగారి బాలయ్య పిలుపునిచ్చారు. అందోల్ నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, బీసీ నాయకులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు, యువజనులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, బడుగు–బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఈ సంకల్ప సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై సభను విజయవంతం చేయాలని మాసన్నగారి బాలయ్య విజ్ఞప్తి చేశారు.

## నారాయణఖేడ్‌లో జూద గృహంపై పోలీసుల దాడి.. 22 మంది అరెస్ట్, రూ.3.52 లక్షల నగదు స్వాధీనం



సందేశం టైమ్స్ ప్రతినిధి, నారాయణఖేడ్, ఆగస్టు 3: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహిస్తున్న జూద గృహంపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఎస్ఐ ఆధ్వర్యంలో శనివారం రాత్రి చేపట్టిన ఈ దాడిలో 22 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3,52,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో కానిస్టేబుళ్లు హరి, రాహుల్, సంకీర్తన్ రెడ్డి, శ్రీకాంత్, పరమానందం, ప్రవీణ్ పాల్గొన్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు నారాయణఖేడ్ ఎస్ఐ తెలిపారు.

# బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సందేశం టైమ్స్ ప్రతినిధి, మానూర్, ఆగస్టు 3: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం బోరంచ గ్రామంలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన కొంగరి శేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, ప్రజలతో ముచ్చటించి వారి యోగక్షేమాలు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణఖేడ్‌లో విషాదం.. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉరివేసుకుని మృతి



సందేశం టైమ్స్ ప్రతినిధి, నారాయణఖేడ్, ఆగస్టు 3: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చాప్ట్-కె గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కపిల సిద్ధలింగప్ప (38) ఉరివేసుకుని మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల ప్రకారం సిద్ధలింగప్పకు ఐదేళ్ల క్రితం మంగళపేట్‌కు చెందిన భాగ్యలక్ష్మితో ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మూడు రోజుల క్రితం భార్య పిల్లలతో కలిసి తన తల్లిగారి ఇంటికి వెళ్లడంతో సిద్ధలింగప్ప ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. ఆగస్టు 1న సాయంత్రం తన బావమరిది జ్ఞానేశ్వర్‌కు వీడియో కాల్ చేసి "నేను చనిపోతున్నా" అని చెప్పి కాల్ నిలిపివేశాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ఇంటికి చేరుకుని తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లగా, సిద్ధలింగప్ప ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి కపిల శరణప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు నారాయణఖేడ్ ఎస్ఐ తెలిపారు. కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపానికి గురైన నేపథ్యంలో ఈ ఘటన జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



## బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కట్ట మైసమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంకరంపేట్(ఏ) మండలం బూరుగుపల్లి గ్రామంలోని కోటమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేష్ సెట్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షుడు ప్రభాకర్ కురుమ, సర్పంచులు కోణం అంజయ్య, విట్టల్ నాయక్, మాజీ సర్పంచులు మల్లేష్, శంకర్ గౌడ్, రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, వెంకట్ రెడ్డి, చంద్రకాంత్, కొమ్ము శేఖర్, దత్తు కురుమ, సంతోష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల భర్తీపై పీసీసీ కీలక ఆదేశాలు.. కార్యకర్తలకు 60 శాతం పోస్టులు



సందేశం టైమ్స్ ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3: తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పీఏసీఎస్ పదవులకు అర్హులైన పార్టీ కార్యకర్తల పేర్లతో కూడిన నివేదికలను వారం రోజుల్లోగా సమర్పించాలని జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు 60 శాతం పోస్టులు కేటాయించేలా విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ అంశంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వంశీచంద్ రెడ్డి తదితరులతో సమీక్ష నిర్వహించి, అనంతరం తుది జాబితాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు వెల్లడించారు.



## జోగిపేట బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3: జోగిపేట పట్టణంలో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. పట్టణంలోని 9వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో వెలసిన శ్రీ మహంకాళి అమ్మవారికి, శ్రీ గంగమ్మ తల్లికి కౌన్సిలర్ శ్రీమతి శోభా నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే 13వ వార్డులో వెలసిన శ్రీ గడి మైసమ్మ తల్లికి, జోగిపేట పట్టణాన్ని కాపాడుతున్న శ్రీ పోచమ్మ అమ్మవారికి కౌన్సిలర్ శ్రీ పట్లూరి శివశేఖర్ ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్లు పి. నారాయణ ముదిరాజ్, డి.బి. నాగభూషణం, మాజీ ఎంపీపీ రామగౌడ్, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, బిర్ల శంకర్, వుసా నాగరాజు, ఆకుల శంకర్, డాకురి అశోక్, మీడియా ప్రతినిధులు రాజశేఖర్ కులకర్ణి, ప్రదీప్ గౌడ్, గాజుల అనిల్ కుమార్, అయ్యప్ప నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహం.. జీవితాన్ని వెలిగించే ఆత్మీయ అనుబంధం

సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3: స్నేహం అనేది రక్త సంబంధం కాకపోయినా మనసులను కలిపే అత్యంత విలువైన బంధం. జీవిత ప్రయాణంలో కష్టసమయాల్లో అండగా నిలిచి, సంతోషాలను రెట్టింపు చేసి, బాధలను పంచుకునే వాడే నిజమైన స్నేహితుడు. నమ్మకం, ఆప్యాయత, స్వార్థరహిత ప్రేమతో కొనసాగేదే అసలైన స్నేహం. ప్రతి సంవత్సరం జరుపుకునే స్నేహితుల దినోత్సవం సందర్భంగా మన జీవితంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మిత్రులను గుర్తు చేసుకోవడం, వారి అనుబంధాన్ని గౌరవించడం ఎంతో ఆనందకరమైన విషయం. చిన్ననాటి జ్ఞాపకాల నుంచి జీవితంలోని ప్రతి మలుపులో తోడుగా నిలిచే స్నేహితులు మన ప్రయాణాన్ని మరింత అందంగా మారుస్తారు. ఈ సందర్భంగా నా ప్రియమైన సంగమేశ్, మల్లేశం గౌడ్, మన్నే పోచయ్య, వెంకటేష్, బసవరాజ్, రాజు తదితర మిత్రులందరికీ హృదయపూర్వక స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నిజమైన స్నేహం కాలంతో మారదు, దూరాలతో తగ్గదు, జీవితాంతం మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది.



## ఇంద్రేశం మున్సిపాలిటీ కార్యవర్గ సమావేశం.. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై చర్చ

సందేశం టైమ్స్ బి. డేవిడ్, పటాన్‌చెరు, ఆగస్టు 3: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, రానున్న కార్యక్రమాల కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. శివారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంద్రేశం మున్సిపాలిటీ అధ్యక్షుడిగా బేగరి శ్రీశైలంను, జనరల్ సెక్రటరీగా సుధీర్ రెడ్డిని నియమించారు. కార్యక్రమంలో శ్రీమతి ప్రియాంక హర్షవర్ధన్ రెడ్డి (3వ వార్డు), కిరాటాల లక్ష్మి జంగయ్య (16వ వార్డు కౌన్సిలర్)తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోల్చెల్మ పెంటయ్య మృతికి నివాళులు



సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3: నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల్చెల్మ (గొల్ల) పెంటయ్య మృతి చెందడంతో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పెంటయ్య పార్టీకి చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ ఆనంద్, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, సుధీర్ కుమార్, నర్సింలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అక్రమాలను ఎత్తిచూపినందుకే తప్పుడు ప్రచారాలు: డీఎంహెచ్ఓ డా. పెండెం వెంకటరమణ

సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా కో ఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి, సూర్యాపేట, ఆగస్టు 3: బిల్లుల విషయంలో జరిగిన అవకతవకలను ప్రశ్నించినందుకే తనపై కొందరు నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహిస్తున్న తనపై కావాలనే కొందరు దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత కొన్ని రోజులుగా తనపై, కార్యాలయంపై సామాజిక మాధ్యమాలు, కొన్ని వర్గాల్లో వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అన్ని ప్రక్రియలు నిబంధనల మేరకే నిర్వహించినట్లు వివరించారు. తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపరచడం, అక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. తనపై వస్తున్న ఫిర్యాదులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అవసరమైతే సమగ్ర విచారణకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నిజాలు బయటకు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, ఎవరి ఒత్తిళ్లకు లొంగేది లేదని డా. వెంకటరమణ స్పష్టం చేశారు. ఆరోగ్యశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని, అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పోసానిపేటలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా బోనాల వేడుకలు

సందేశం టైమ్స్ అందోల్ మండల ప్రతినిధి వి. వెంకటేశం, పోసానిపేట, ఆగస్టు 3: అందోల్ మండలంలోని పోసానిపేట గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలు గ్రామ పెద్దల సమక్షంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై మోసుకుని ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలోని శ్రీ దుర్గమ్మ ఆలయానికి కూడా బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హారతులు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించగా, బోనాల ఊరేగింపుతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ బోనాల వేడుకలు భక్తి, ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు.

## సాయిపేటలో వైభవంగా శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు



సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి కె. సంగమేశ్వర్, సంగారెడ్డి, ఆగస్టు 3: సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం సాయిపేట గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమలు, వేపమండలతో అందంగా అలంకరించిన బోనాలను తలపై మోసుకుని మంగళహారతులు పాడుతూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యంగా బోనాలు సమర్పించారు. కుటుంబాలు, గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఉత్సవాల్లో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల మోతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, పూల తోరణాలతో అందంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక నాయకులు క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, ప్రసాద వితరణ వంటి ఏర్పాట్లు చేశారు. భక్తుల సందడి మధ్య శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

## గిరిజన తండాలకు బీటీ రోడ్ల మంజూరుపై మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు



సందేశం టైమ్స్ అందోల్ మండల ప్రతినిధి వి. వెంకటేశం, అందోల్, ఆగస్టు 3: అందోల్ నియోజకవర్గంలోని గిరిజన తండాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19.15 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై లంబాడా హక్కుల పోరాట సమితి సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మహేష్ రాథోడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన తండాల్లో రహదారి సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. బీటీ రోడ్ల నిర్మాణంతో తండాల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర వైద్య సేవలు పొందే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అందోల్ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని మహేష్ రాథోడ్ కొనియాడారు. భవిష్యత్తులో కూడా గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం మరింత సహకారం అందించాలని కోరారు. గిరిజన ప్రజల తరఫున మంత్రి దామోదర రాజనర్సింహకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు పర్యటన.. తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు



సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3: మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, గ్రామీణ రవాణా మార్గాలను అధికారులతో కలిసి పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముందుగా మెదక్ మండలంలోని రైన్‌పల్లి వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే, భారీ వర్షాలతో దెబ్బతిన్న వంతెనకు శాశ్వత పరిష్కారంగా పునర్నిర్మాణం కోసం రూ.2.30 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.15 లక్షలు మంజూరు చేయించి పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం పూర్తయ్యే వరకు రైన్‌పల్లి వంతెన వద్ద భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం మల్కాపూర్ తండాలో ఇటీవల వర్షాల సమయంలో స్కూల్ బస్సు చిక్కుకున్న ప్రాంతాన్ని పరిశీలించి, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. అలాగే హవేలీ ఘన్‌పూర్ మండలంలోని దూప్‌సింగ్ తండాలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన వంతెనను పరిశీలించి నిర్మాణ నాణ్యత, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం బర్గ్‌పల్లి గ్రామంలో పిడుగుపాటుకు మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముక్తా భూపతిపూర్ గ్రామంలో జరిగిన కుటుంబ కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రత, అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వర్షాల వల్ల ఎక్కడ సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారాలకు అవసరమైన నిధులు తీసుకువచ్చి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోచమ్మ-దుర్గమ్మ బోనాల జాతరకు పోటెత్తిన భక్తులు.. కొల్చారంలో వైభవంగా వేడుకలు

సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3: మెదక్ జిల్లా కొల్చారం గ్రామంలో పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఆషాఢ బోనాల జాతరను ఆదివారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా శివసత్తుల ఊరేగింపులు, తీన్మార్ డప్పుల మోత, మంగళ వాయిద్యాలు, కోలాటాలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే పోచమ్మ, దుర్గమ్మ ఆలయాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో

గ్రామ సర్పంచ్ దేవన్న, శేఖర్, ఉపసర్పంచ్ కొరంపల్లి రాణి గోపి, మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, కుమ్మరి నాగరాజు, కృష్ణ, వనమాల శ్రీధర్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, పాండ్ర వెంకటేశం, సారా సుదర్శన్, ముత్యం రఘు, తమ్మలి సంతోష్, చౌరి సంతోష్, తిమ్మన్న ఆంజనేయులు, మహేశ్వర్ రెడ్డి, సాకేత్, చాకలి శ్రీను, అరికెల నాగయ్య, చింతల శేఖర్, బిట్ల అశోక్, కిరణ్ గౌడ్, రాజేందర్ గౌడ్, మల్లేశం, ఆనంద్, ముత్యం శ్రీను, అనిల్, చౌదరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేశారు.



## బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నం: నీలం మధు ముదిరాజ్

సందేశం టైమ్స్ బి. డేవిడ్, పటాన్‌చెరు, ఆగస్టు 3: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేక ప్రతీకగా నిలుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం శ్రీశ్రీశ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల పండుగ భక్తి, ఐక్యత, తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మహేందర్, ఈశ్వర్, మల్లేష్, హరికృష్ణ, ఎట్టయ్య, జంగయ్య, యాదయ్య, కుమార్, పరమేశ్, నరేష్, కావలి జంగయ్య, మహేష్, శివరామకృష్ణ, జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## సదాశివపేటలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్, సంగారెడ్డి, ఆగస్టు 3: సదాశివపేట పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు, ఊరేగింపు కార్యక్రమాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి పతకేరి, గొల్లకేరి పద్మశాలి సంఘం, కురుమ సంఘం, కౌన్సిలర్ గౌరీదేవి తుల్జారం ఆధ్వర్యంలోని రాఘవేంద్ర నగర్ బోనాలు, మహంకాళి ఆలయం, చాపలకేరి మహంకాళి బోనాలు, బంగారు మైసమ్మ బోనాలు, గొల్ల యాదవ సంఘం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, పట్టణ అధ్యక్షుడు వీరేశం, చింత సాయినాథ్, చెన్నకర్, కౌన్సిలర్ సోమశేఖర్, శ్రీధర్ రెడ్డి, అశోక్ గౌడ్, చిక్కుల మల్లేశం, నగేష్, సంక్షయ్ గౌడ్, నక్క పప్పి నాని, శ్రీకాంత్, నల్ల సుధాకర్, మెరుగు శంకర్, మాజీ సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్, సంగారెడ్డి, ఆగస్టు 3: ఆషాఢ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ బోనాల ఉత్సవాల విశిష్టతను కొనియాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండు సత్యనారాయణ, బాబురావు, రాజు, జీవీ శ్రీనివాస్, విఠల్, చింత గోపాల్, చింత సాయినాథ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జులైలో జీఎస్టీ వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లు.. తెలంగాణలో 19 శాతం వృద్ధి

సందేశం టైమ్స్ ప్రతినిధి, ఆగస్టు 3: దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు జులై నెలలో భారీగా నమోదయ్యాయి. కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం జులైలో మొత్తం రూ.2.11 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. ఇందులో కేంద్ర జీఎస్టీ (సీజీఎస్టీ) ద్వారా రూ.39,835 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ (ఎస్జీఎస్టీ) ద్వారా రూ.47,881 కోట్లు, సమీకృత జీఎస్టీ (ఐజీఎస్టీ) ద్వారా రూ.1.23 లక్షల కోట్లు వసూలైనట్లు తెలిపింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే జీఎస్టీ వసూళ్లలో 15.4 శాతం వృద్ధి నమోదైంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షల కోట్లకు పైగా జీఎస్టీ వసూళ్లు నమోదు కావడం ఇది రెండోసారి. రాష్ట్రాల వారీగా చూస్తే హరియాణా అత్యధిక వృద్ధిని నమోదు చేయగా, గుజరాత్ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ కూడా 19 శాతం వృద్ధితో గణనీయమైన పురోగతిని సాధించింది. ఇదిలా ఉండగా, ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధనలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది.



## హనుమకొండలో దారుణం.. భార్యను హత్య చేసిన భర్త కుటుంబ కలహాలే కారణమా? కాళ్లు, చేతులు కట్టి మెడ కోసి హత్య.. ఇద్దరు చిన్నారులు అనాథలు

సందేశం టైమ్స్ ప్రతినిధి, హనుమకొండ, ఆగస్టు 3: హనుమకొండ జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 4వ డివిజన్ కృష్ణ కాలనీలో శనివారం రాత్రి ఓ వ్యక్తి తన భార్యను అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రాథమిక సమాచారం ప్రకారం మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వ్యక్తి సుమారు ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు చిన్నారులు ఉన్నారు. అయితే కొంతకాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నట్లు స్థానికులు తెలిపారు. శనివారం రాత్రి భార్య కాళ్లు, చేతులు కట్టి అనంతరం మెడ కోసి హత్య చేసినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గల అసలు కారణాలు, కుటుంబ కలహాల ప్రభావం వంటి అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రేమతో ప్రారంభమైన దాంపత్య జీవితం విషాదాంతంగా ముగియడంతో ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోయి అనాథలుగా మారడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

## బ్రహ్మపుత్ర నదిలో జారిపడి ఐఐటీ గువాహటి విద్యార్థిని మృతి.. జమ్మలమడుగు తహసీల్దార్ కుమార్తెగా గుర్తింపు



సందేశం టైమ్స్ ప్రతినిధి, ఆగస్టు 3: అస్సాం రాష్ట్రం గువాహటిలోని బ్రహ్మపుత్ర నదిలో ప్రమాదవశాత్తు జారిపడి ఐఐటీ గువాహటి విద్యార్థిని కే. సాయి చేతన రెడ్డి (20) మృతి చెందారు. మృతురాలు ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు తహసీల్దార్ సాయినాథ్ రెడ్డి ఏకైక కుమార్తెగా గుర్తించారు. ఐఐటీ గువాహటిలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న చేతన, స్నేహితులతో కలిసి బ్రహ్మపుత్ర నది ఘాట్‌కు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో జారిపడినట్లు సమాచారం. వెంటనే సహాయక చర్యలు చేపట్టిన తోటి విద్యార్థులు, స్థానికులు ఒక విద్యార్థినిని రక్షించగలిగినా చేతనను కాపాడలేకపోయారు. గజఈతగాళ్లు గాలించి ఆమె మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం అధికారులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సాయినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అస్సాంకు బయలుదేరారు. మృతురాలి స్వగ్రామం వైఎస్సార్ కడప జిల్లా పెద్దముడియం మండలం ఎన్.కొట్టాలపల్లి గ్రామంగా తెలిసింది. చేతన మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## బోడిషెట్‌పల్లి సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక



సందేశం టైమ్స్ ప్రతినిధి, ఆగస్టు 3:సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బోడిషెట్‌పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆందోల్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. బోడిషెట్‌పల్లి సర్పంచ్ పి. మల్లేశ్వరి సంగన్న, వార్డు సభ్యులు అనంత శ్యామమ్మ, అనంతలక్ష్మి, శ్రీకాంత్ తదితరులతో పాటు వారి అనుచరులు యాదుల్ల షబానా, డా. సుల్తాన్ మరియు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సాధికారత, విద్య, వైద్యం, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, జైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## వేములపల్లి మండలంలో తల్లిపాల వారోత్సవాలు

వేములపల్లి, ఆగస్టు 03 (సందేశం టైమ్స్ నల్గొండ జిల్లా ఇంచార్జ్: శంకర్): దామచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో తల్లులకు శిశువుల ఆరోగ్యం, తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆమనగల్, రావులపెంట 1, 2, 3, కామేపల్లి 1, 3, ఇటిక్యాల 1, 2, సెట్టిపాలెం, తిమ్మారెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ శిశువు జన్మించిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని, ముర్రుపాలలో ఉండే వ్యాధి నిరోధక శక్తి శిశువుకు మొదటి టీకా లాగా పనిచేస్తుందని తెలిపారు. ముర్రుపాలలో ఉండే కొలస్ట్రుం శిశువుకు ఎంతో మేలు చేస్తుందని, పలు అనారోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుందని వివరించారు. మొదటి ఆరు నెలలు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఏడో నెల నుంచి పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. తల్లిపాలలో ఉండే పోషక విలువలు, శిశువు ఎదుగుదలలో వాటి పాత్రపై అవగాహన కల్పించారు. డబ్బా పాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వివరించి, తల్లిపాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పరిమి రజిని, సర్పంచ్ పిల్లల సందీప్, ఎస్. చంద్రయ్య, పెద్దపంగ సైదులు, డి. శ్రీనివాస్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, కాంతమ్మ, వెంకటరమణ, శారద, సుభద్ర, యాదమ్మ, విమల, ఆరోగ్య సిబ్బంది జి. జ్యోతి, సైదమ్మ, శ్రీధర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ, లక్ష్మి, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు.. పెండింగ్ ఇ-పాస్ స్టాక్ రసీదులు వెంటనే పూర్తి చేయాలి: మండల వ్యవసాయ అధికారి ఎం. ఋష్యేంద్రమణి

మిర్యాలగూడ, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ నల్గొండ జిల్లా ఇంచార్జ్ శంకర్): మిర్యాలగూడ మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి ఎం. ఋష్యేంద్రమణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం, మండల పరిధిలోని రిటైల్, హోల్‌సేల్ ఎరువుల దుకాణాలను పరిశీలించి ఎరువుల నిల్వలు, విక్రయ వివరాలు, ఇ-పాస్ స్టాక్ రసీదుల నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాల నిర్వాహకులు తమ వద్ద పెండింగ్‌లో ఉన్న ఇ-పాస్ స్టాక్ రసీదులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రతి స్టాక్ స్వీకరణ అనంతరం ఇ-పాస్ యంత్రంలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడం తప్పనిసరి అని, ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లు లేకుండా వంద శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. తనిఖీల సమయంలో పెండింగ్ ఇ-పాస్ రసీదులు గుర్తించినట్లయితే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డీలర్లు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్ట్రీ చేసుకోవాలని, రిజిస్ట్రీ చేయించుకోని రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు అందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో సాగు చేసే పంటలను ప్రోత్సహించాలని సూచించారు.



## జోగిపేటలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

జోగిపేట, ఆగస్టు 3(సందేశం టైమ్స్ అందోలు ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరై, అందంగా అలంకరించిన బోనాలను తీసుకొచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రసాద వితరణ చేశారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు.

## నాలుగు నెలలుగా కనిపించని వ్యక్తి ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి



మానూర్, ఆగస్టు 3(సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా మానూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి ఈరన్న (49) గత నాలుగు నెలలుగా కనిపించడం లేదని, ఆయన భార్య ఉప్పరి సక్కుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మానూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎ. కోటేశ్వర్ రావు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు పలు ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఈరన్న ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఉప్పరి ఈరన్న ఆచూకీ గురించి ఎవరికైనా సమాచారం తెలిసి ఉంటే వెంటనే మానూర్ పోలీస్ స్టేషన్‌కు లేదా ఎస్ఐ ఎ. కోటేశ్వర్ రావును 8712656758 నంబర్‌లో సంప్రదించి సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రజలు ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి కుటుంబ సభ్యులకు సహకరించాలని కోరారు.



## ఈదులపల్లి గ్రామసభలో సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై అవగాహన

ఝరాసంగం, ఆగస్టు 3(సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో పోలీసులు పాల్గొని గ్రామస్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఎంపీడీఓతో కలిసి పాల్గొన్న పోలీసులు ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికీ ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని తెలియజేయరాదని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, అపరిచితుల కాల్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఏపీకే ఫైళ్ల డౌన్‌లోడ్‌లు, టెలిగ్రామ్ ద్వారా వచ్చే అనుమానాస్పద సందేశాలు, టాస్క్ ఆధారిత ఉద్యోగాలు, ఆన్‌లైన్ గేమింగ్, నెట్‌వర్క్ టవర్ల ఏర్పాటు పేరుతో జరిగే మోసాలు, తక్కువ ధరకు వాహనాలు విక్రయిస్తామంటూ చేసే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ సాగు, వినియోగం, విక్రయం, రవాణా, నిల్వ చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. యువత పేకాట, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో చెరువులు, వాగులు, కాలువల్లో ఈతకు వెళ్లడం, చేపల వేట చేయడం ప్రమాదకరమని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం నీటిలోకి దిగవద్దని ప్రజలకు సూచించారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలను తాకరాదని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ప్రతి వాహనానికి బీమా తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని గ్రామస్థులకు వివరించారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.



## అల్లాదుర్గంలో పత్తి పంట పరిశీలన.. రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

అల్లాదుర్గం, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ మెదక్ జిల్లా ఇంచార్జి అనిల్ కుమార్): మెదక్ జిల్లా అల్లాదుర్గం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంట పరిస్థితిని పరిశీలించిన అధికారులు కొన్ని ప్రాంతాల్లో పత్తి మొక్కలకు పార్టీవిల్ లక్షణాలతో పాటు సూక్ష్మపోషకాల లోపాలను గుర్తించారు. అనంతరం వ్యవసాయ అధికారి రైతులకు పంట సంరక్షణ, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా సరైన డ్రైనేజీ ఏర్పాట్లు చేసుకోవాలని, పంట ఎదుగుదలకు అవసరమైన సమతుల్య ఎరువులను వ్యవసాయ శాఖ సూచనల మేరకు వినియోగించాలని సూచించారు. పత్తి పంటలో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

## అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్‌పై సివిల్ సప్లై అధికారుల దాడులు.. 16 సిలిండర్లు స్వాధీనం



మెదక్, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గం ప్రతినిధి): మెదక్ జిల్లా వ్యాప్తంగా అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి పి. నిత్యానందం హెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు మెదక్ జిల్లా సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ అధికారులతో కలిసి చేగుంట మండలం మక్కరాజుపేట గ్రామంలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ నిర్వహిస్తున్న మూడు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వంజరి రాజుకు చెందిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రిపేర్ షాప్‌లో 7 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు, అగతదివిటి సురేష్‌కు చెందిన గంగ లైట్ హౌస్ షాప్‌లో 2 డొమెస్టిక్ సిలిండర్లు, మహేందర్‌కు చెందిన లక్ష్మి నరసింహ సీడ్స్ షాప్‌లో 6 డొమెస్టిక్ సిలిండర్లు, 1 కమర్షియల్ సిలిండర్‌ను అధికారులు స్వాధీనం చేసుకుని జప్తు చేశారు. స్వాధీనం చేసుకున్న మొత్తం 15 డొమెస్టిక్ సిలిండర్లు, 1 కమర్షియల్ సిలిండర్‌ను చేగుంటలోని దేవి భారత్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు వ్యక్తులపై అత్యవసర వస్తువుల చట్టం-1955లోని సెక్షన్ 6-ఏ ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా చేగుంట పోలీస్ స్టేషన్‌లో కూడా క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి పి. నిత్యానందం మాట్లాడుతూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా రీఫిల్లింగ్ చేయడం, వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## భూ రీసర్వే గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నూతన సాఫ్ట్‌వేర్ రూపకల్పన: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ మెదక్ నియోజకవర్గం ప్రతినిధి): భూ రీసర్వే జరిగిన గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి నూతన సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) ఆధ్వర్యంలో రూపొందిస్తున్న నూతన సాఫ్ట్‌వేర్‌పై జాయింట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ లక్ష్మీప్రసన్న, ఎన్ఐసీ సైంటిస్ట్ సీసీ సంధ్య, ఏడి ల్యాండ్ రికార్డ్స్ కిషన్‌లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ రీసర్వే జరిగిన గ్రామాల్లో భూ పహాణీ, రికార్డుల్లో ఉన్న అంశాలు, వాస్తవ పట్టాదారు వివరాలు, భూమిపై ఉన్న యాజమాన్య పరిస్థితులు తదితర సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు నూతన సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకువచ్చి భూ సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. మెదక్ మండలం కోమటూరు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ సమస్యలు లేని విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం సర్వే శాఖ అధికారులు కోమటూరు గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడి భూ సమస్యలు, రికార్డుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సర్పంచ్, ఉప సర్పంచ్ లేకుండానే గ్రామసభ..!? సాయిపేట్‌లో కార్యదర్శి తీరుపై వివాదం

వట్పల్లి, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం సాయిపేట్ గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభ వివాదాస్పదంగా మారింది. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గైర్హాజరీలో గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామసభ నిర్వహించారని గ్రామస్థులు, వార్డు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో మొత్తం ఎనిమిది మంది వార్డు సభ్యులు ఉండగా సమావేశానికి కేవలం ఒకే ఒక్క వార్డు సభ్యుడు మాత్రమే హాజరయ్యారని, తగిన కోరం లేకుండానే గ్రామసభ నిర్వహించి తీర్మానాలు నమోదు చేసినట్లు ఆరోపించారు. గ్రామానికి సంబంధించిన ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం పంచాయతీరాజ్ వ్యవస్థ నిబంధనలకు విరుద్ధమని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామసభ నిర్వహణకు సంబంధించి ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వలేదని ఆరోపిస్తూ, గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు లేకుండా గ్రామసభ నిర్వహించడంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామసభ నిర్వహించినట్లు తేలితే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామసభకు ఎందుకు హాజరు కాలేదనే అంశంపై కూడా విచారణ జరిపి గ్రామ పరిపాలన వ్యవహారాలపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## బీరప్ప మృతి ఘటనపై వట్పల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత.. విచారణకు డిమాండ్ చేసిన గ్రామస్తులు



వట్పల్లి, ఆగస్టు 03 (సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దరఖాస్తుపల్లి గ్రామానికి చెందిన బీరప్ప (22) అనే యువకుడు దాబా శివారులో చెట్టుకు ఉరివేసుకున్న స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కిందికి దించినట్లు తెలిసింది. అయితే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే మృతదేహాన్ని తరలించారని బీరప్ప బంధువులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రశ్నించగా పోలీసుల నుంచి తమకు అన్యాయం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అలాగే ఘటనకు సంబంధించిన వివరాలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యుడిపై పోలీసుల వ్యవహారశైలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వట్పల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిరసన తెలిపారు. ఈ క్రమంలో ఆందోళనకారులు పోలీస్ స్టేషన్‌లోకి ప్రవేశించడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ఫర్నిచర్, కిటికీల అద్దాలు ధ్వంసమైనట్లు సమాచారం. బీరప్ప మృతి ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితతో శ్రీకాంత్ గౌడ్ భేటీ



హైదరాబాద్, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి): తెలంగాణ రక్షణ సేన చీఫ్ శ్రీమతి కల్వకుంట్ల కవితను శ్రీకాంత్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పలు సామాజిక అంశాలు, ప్రజా సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ రక్షణ సేన భవిష్యత్ కార్యాచరణ, ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగాలని సంకల్పించారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్ర ప్రజల సంక్షేమం, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## గ్రూప్స్ నోటిఫికేషన్లు రాలేదని ఆవేదనతో యువకుడి ఆత్మహత్యాయత్నం





సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి శెట్టి సురేష్ / ఆగస్టు 03: ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేణు కుమార్ అనే యువకుడు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఐదేళ్లుగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నప్పటికీ సరైన సమయంలో గ్రూప్స్ నోటిఫికేషన్లు విడుదల కావడం లేదనే ఆవేదనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వేణు కుమార్ తన ఆవేదనను తెలియజేస్తూ సూసైడ్ నోట్ రాసినట్లు సమాచారం. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని, అయితే ఆశించిన స్థాయిలో నోటిఫికేషన్లు రావడం లేదని తన నోట్‌లో పేర్కొన్నట్లు తెలిసింది. గత ఐదేళ్లుగా గ్రూప్స్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ సమయం, వయస్సు కోల్పోతున్నామని, ప్రతి సంవత్సరం యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగితే అభ్యర్థుల్లో నమ్మకం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అలాగే తన కుటుంబ పరిస్థితులను కూడా ప్రస్తావిస్తూ మధిర నియోజకవర్గంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో తమకు ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తన తల్లి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నట్లు తెలిసింది. తన సూసైడ్ నోట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సర్ల సత్తా.. ప్రియ, అరుంధతికి స్వర్ణ పతకాలు

సందేశం టైమ్స్ క్రీడా ప్రతినిధి / ఆగస్టు 03: కామన్వెల్త్ గేమ్స్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో పతకాల వర్షం కురిపిస్తున్నారు. మహిళల బాక్సింగ్ విభాగంలో భారత బాక్సర్లు ప్రియ, అరుంధతి చౌదరి స్వర్ణ పతకాలు సాధించి దేశ ఖ్యాతిని నిలబెట్టారు. 60 కేజీల విభాగంలో బరిలోకి దిగిన ప్రియ అద్భుత పోరాటంతో బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా, మహిళల 70 కేజీల విభాగంలో అరుంధతి చౌదరి తన ప్రతిభను చాటుకుని స్వర్ణ పతకం సాధించారు. దీంతో బాక్సింగ్ విభాగంలో భారత్ ఖాతాలో స్వర్ణ పతకాల సంఖ్య పెరిగింది. మొత్తం మీద కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ ఇప్పటివరకు 11 స్వర్ణ పతకాలు సాధించి పతకాల పట్టికలో ముందుకు దూసుకెళ్తోంది. భారత క్రీడాకారుల విజయాలపై దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ.. అనంతసాగర్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి శెట్టి సురేష్ / ఆగస్టు 03: ఖమ్మం జిల్లా చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జడ ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్ సూపర్వైజర్ కే. సత్యవతి పాల్గొని తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని, ప్రసవం అనంతరం వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం)లో అధికంగా ఉండే వ్యాధి నిరోధక శక్తి శిశువుకు సహజ రక్షణగా పనిచేస్తుందని తెలిపారు. పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అనంతరం అదనపు పోషకాహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. గ్రామ సర్పంచ్ జడ ప్రమీల మాట్లాడుతూ తల్లిపాల వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని, ప్రతి తల్లి తప్పనిసరిగా తల్లిపాలను ప్రోత్సహించాలని కోరారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోనీ మియా, సర్పంచ్ జడ ప్రమీల, సర్కిల్ సూపర్వైజర్ కే. సత్యవతి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ పి. ఉమా, ఆశా కార్యకర్తలు లక్ష్మి, స్వరూపతో పాటు గ్రామంలోని తల్లులు పాల్గొన్నారు.



# ఇరాన్‌పై ట్రంప్ తీవ్ర హెచ్చరిక.. రెండు రోజుల్లో కఠిన చర్యలు తప్పవని ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ అంతర్జాతీయ ప్రతినిధి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, రెండు రోజుల్లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇరాన్ నుంచి ఎదురవుతున్న భద్రతా సవాళ్లు, ప్రాంతీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి తీసుకునే చర్యలు గతంలో కంటే మరింత కఠినంగా ఉంటాయని ట్రంప్ పేర్కొన్నట్లు సమాచారం. అమెరికా–ఇరాన్ మధ్య చాలా కాలంగా అణు కార్యక్రమం, మధ్యప్రాచ్యంలో ప్రభావం, సైనిక కార్యకలాపాల విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా గతంలో ఆర్థిక ఆంక్షలు విధించగా, తాజాగా ట్రంప్ చేసిన హెచ్చరికలు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారితీశాయి. మరోవైపు అమెరికా ఎలాంటి సైనిక చర్యలకు పాల్పడినా తగిన సమాధానం ఇస్తామని ఇరాన్ కూడా గతంలో పలుమార్లు హెచ్చరించింది. ఈ పరిణామాలతో మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం ఏర్పడుతుందా అనే ఆందోళన ప్రపంచ దేశాల్లో వ్యక్తమవుతోంది. అయితే తక్షణమే దాడి జరుగుతుందా లేదా చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉందా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. అమెరికా–ఇరాన్ పరిణామాలను పలు దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. ఈ వివాదం మరింత ముదిరితే అంతర్జాతీయ చమురు ధరలు, వాణిజ్యం, ప్రపంచ భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



# మీడియా స్వేచ్ఛపై కేటీఆర్ వ్యాఖ్యలు.. ప్రభుత్వాలపై విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి): మీడియా స్వేచ్ఛ, జర్నలిస్టులపై చర్యల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వాస్తవాలను వెల్లడించే మీడియా సంస్థలు పలు ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయని, కొన్ని మీడియా సంస్థలు ప్రభుత్వ ప్రభావానికి లోనవుతున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణలో జరిగిన ఓ బాలికపై అఘాయిత్యం ఘటనను ప్రస్తావిస్తూ, ప్రధాన మీడియా సంస్థలు ఆ అంశాన్ని వెంటనే మాధ్యమాల ద్వారా విషయం వెలుగులోకి వచ్చిందని అన్నారు. బాధితులకు న్యాయం జరిగేందుకు స్వతంత్ర మీడియా, సామాజిక మాధ్యమాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్న సందర్భాల్లో మీడియా యాజమాన్యాలు బహిరంగంగా ప్రశ్నించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ, పాత్రికేయుల స్వాతంత్ర్యం రక్షించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

# 2026లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విమాన సేవలు ప్రారంభమవుతాయని అప్పుడే చెప్పాను: వైఎస్ జగన్






సందేశం టైమ్స్ ప్రతినిధి / ఆగస్టు 03: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 2026 సంవత్సరంలో విమానాల రాకపోకలు ప్రారంభమవుతాయని 2023లో శంకుస్థాపన కార్యక్రమం రోజునే ప్రకటించానని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. భోగాపురం విమానాశ్రయ ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అప్పట్లోనే ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకమైన ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రాంతానికి రవాణా, వాణిజ్య, పర్యాటక రంగాల్లో మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.




## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం విజయవంతం.. ఉత్తరాంధ్ర ప్రజలకు కృతజ్ఞతలు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సందేశం టైమ్స్ ప్రతినిధి / ఆగస్టు 03: భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అన్ని విధాలా సహకరించిన ఉత్తరాంధ్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పెద్ద పండుగలా నిర్వహించి, దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా విజయవంతం చేసిన కూటమి నేతలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, జీఎంఆర్ సంస్థ యంత్రాంగానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అందరి సమన్వయం, కృషి ఫలితంగానే ఈ ప్రారంభోత్సవం ఘనంగా జరిగిందని, ఇది ఒక్కరి విజయం కాదని, ప్రజలందరి సమష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణలో, ఏర్పాట్లలో ఏవైనా లోటుపాట్లు జరిగి ఉంటే వాటిని మనస్ఫూర్తిగా క్షమించాలని కోరారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తుందని, ఈ ప్రాంత ప్రజల కలలకు రెక్కలు అందిస్తుందని తెలిపారు.

# 2014 తర్వాత దేశంలో విమానాశ్రయాల సంఖ్య రెట్టింపుకు పైగా పెరిగింది: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి): దేశంలో విమానయాన రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 2014కు ముందు దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 166కు చేరుకుందని పేర్కొన్నారు. చిన్న పట్టణాలు, ప్రాంతాలను కూడా విమాన సేవలతో అనుసంధానం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రాంతీయ విమాన కనెక్టివిటీని పెంచేందుకు సామాన్య ప్రజలకు విమాన ప్రయాణం మరింత అందుబాటులోకి వచ్చిందని, దీని ఫలితంగా విమానాశ్రయాల సంఖ్యతో పాటు ప్రయాణికుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని అన్నారు. కాశీలో ప్రారంభమైన స్పోక్ ఎయిర్‌పోర్ట్ నమూనా అమృత్‌సర్ వరకు విస్తరించిందని, దేశ ఆర్థిక అభివృద్ధిలో సముద్ర ఆధారిత బ్లూ ఎకానమీకి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని మోదీ వెల్లడించారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నెంబర్: TGTEL/25/A0348, టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ-మెయిల్ : sandeshamtimes@gmail.com, : www.sandeshamtimes.com, (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్ SVN కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006.